# సాయిబాబా వారి ఖండయోగం

## సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



సర్వం శ్రీసాయి

మన అందరం సాయిబాబా వారి ఖండయోగం గురుంచి తెలుసు:-

ఖండయోగం ఉన్నత స్థాయి యోగులు ఆచరించే సాధనల్లో ఒకటైనది ఈ "ఖండ యోగం". ఈ యోగాన్ని శ్రీ సాయిబాబా శసరీరంగా ఉన్నపుడు ఆచరించడం ఎంతో మంది భక్తులు స్వయంగా దర్శించారు...

ఖండయోగం గురుంచి ముఖ్యంగా:-

ఏ సాధకుడైనా ఖండ యోగాన్ని ఆచరిస్తున్నాడు...అంటే, అతను గొప్ప కారణ జన్ముడై ఉండాలి.

అఘోర సాధనల్లో , భయాన్ని పుట్టించేది మరియూ అత్యంత క్లిష్టమైనది అయిన ఈ "ఖండ మండ సాధన" లేదా "ఖండ యోగం" చాలా విశిష్టమైనది. ఒక పదునైన కత్తితో లేదా అడ కత్తెరతో, తన కాళ్ళను, చేతులను నరుకుకొని .....ఆయా నరకబడిన శరీర భాగాలను, భగ భగ మండెడు అగ్నిలో పడవేస్తాడు, ఆ యోగ భగవానుడు. పన్నెండు గంటల తరువాత, మంటల్లో పడవేయ బడ్డ ఆ శరీర భాగాలు తిరిగి శరీరానికి అతుక్కుంటాయి. వినడానికి ఇది విచిత్రంగా ఉంటుంది. చాలా కఠినమైన సాధన. కత్తిరించబడ్డ భాగాలు అతుక్కున్న తర్వాత అది పునర్జన్మయే. కొంత యోగ సిద్ధులైన సాధక యోగులు శరీరంలో ఒక భాగాన్ని, కత్తితో నఱికి మరల అతుక్కునేటట్లు చేస్తారు. దీనిని ఏక ఖండ యోగం అంటారు. త్రైలింగ స్వామి లాంటి సిద్ధులైన గొప్ప యోగులు, శరీరంలో మూడు భాగాలు ఖండించుకొని మరల శరీరానికి అతుక్కునేటట్లు చేసారు. మహా సిద్ధుడైన గురువు వద్ద ఈ విద్య నేర్చుకోవాలి.

కొంతమంది యోగులు, శరీరంలో 9 భాగాలు ఖండించి, మరల అతుక్కునేటట్లు చేస్తున్నారు. అది "నవ ఖండన యోగం". నవ ఖండన యోగంలో సిద్ధి పొందిన తరువాత , అగ్ని ఖండన యోగం ద్వారా మరింత పరిణతి చెందుతాడా యోగ భగవానుడు. అగ్ని ఖండ యోగంలో, సాధకుని మెడ యొక్క మూపుపై అగ్నితో కాల్చి...ఆ పరికరంతో గురువు శిష్యుని వెనుబాము వరకు స్పృశిస్తాడు. ఏ యోగి అయితే ఆధ్యాత్మికతలో ఉన్నత స్థాయిని అందుకుంటాడో....అతడు ఈ క్రియలకు ఏమాత్రమూ భయపడడు.

ఈ ఖండ యోగంలో ఎవరైతే సిద్ధి పొందుతాడో , వాడు ఎటువంటి ఆయుధానికి కూడా లొంగడు. అంటే ఏ ఆయుధమూ అతనిని ఏమియూ చేయలేదు. మృత్యువు కూడా అతని దరి చేరదు. ఈ ఖండ యోగము, శరీరంపైగల మమకారాన్ని వదలగొడుతుంది. కుండలినీ శక్తిపై పరిపూర్ణ నియంత్రణ కలవాడే, ఈ ఖండయోగ సాధనలో విజయం పొందుతాడు. అయితే "మానసిన ఖండ యోగం" అని కూడా ప్రత్యేకించి ఒకటుంది. నిజమైన ఖండ యోగం , మనిషి యొక్క అబద్ధపు వ్యక్తిత్వాన్ని ధ్వంసం చేస్తుంది. అనేక జన్మలలో అరిషడ్వర్గాలకు లోనైన మనిషి...యోగిగా మారి, ఈ ఖండయోగ సాధనాభ్యాసము చేసినచో....తాను వాటిని నశింపజేసి పూర్ణ పురుషుడుగా పరిణామం చెందుతాడు. బహిరంగ ఖండన,మానసిక ఖండన అనేవి ఈ ఖండ యోగ సాధనలో ముఖ్యంగా ఉన్నాయని అర్థం చేసుకోవాలి. యోగ మహా సామ్రాజ్యంలో ఎన్నో గొప్ప పద్ధతులను అందించిన సనాతన యోగులకు,సిద్ధులకు పాదాభివందనాలు.